నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

సూర్యాపేట

శుక్రవారం 10 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 10, 2023

SURYAPET

పేజీలు : 12
PAGES




సూర్యాపేటలో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# బీఆర్ఎస్.. నామినేషన్ జోష్

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల కోలాహలం

**అభిమానులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ**

**సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దాఖలు**

**పలుచోట్ల నామినేషన్లు వేసిన ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు**

**నేడు నామినేషన్లకు తుది గడువు**

**ఈ నెల 13న పరిశీలన, 15న ఉపసంహరణకు ఆఖరు**



తుంగతుర్తిలో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్



హుజూర్‌నగర్‌లో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ నాయకురాలు శంకరమ్మ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల కోలాహలం నెలకొన్నది. గురువారం మంచిరోజు కావడంతో పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. కోదాడ, ఆలేరు మినహా పది నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాల్లో పూజలు చేసి, వేలాది మంది అభిమానులు, కార్యకర్తల మధ్య నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ ఆఫీసుకు ర్యాలీగా బయల్దేరారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తిలో గాదరి కిశోర్‌కుమార్, హుజూర్‌నగర్‌లో శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. దేవరకొండలో రమావత్ రవీంద్రకుమార్, మిర్యాలగూడలో నల్లమోతు భాస్కర్‌రావు, నకిరేకల్‌లో చిరుమర్తి లింగయ్య, నల్లగొండలో కంచర్ల భూపాల్‌రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరులో నోముల భగత్‌కుమార్, మునుగోడు నియోజకవర్గం చండూరులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, భువనగిరిలో పైళ్ల శేఖర్‌రెడ్డి నామినేషన్ వేశారు. గులాబీ జెండాలతో ఎటూ చూసినా జన సందడి కనిపించింది. బీఆర్ఎస్‌లో పండుగ వాతావరణం కనిపించింది. ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు కూడా పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేశారు. నామినేషన్ల స్వీకరణకు శుక్రవారం చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 9(నమస్తే తెలంగాణ)/సూర్యాపేట

### అన్నీ చేశాం.. మరిన్ని వరాలతో వస్తున్నాం..

'2014, 2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వనివెన్నో అమలు చేసింది. అవన్నీ నేడు అందరి కండ్ల ముందు కనిపిస్తున్నాయి. ప్రజలకు మేలు చేయడం తప్ప బీఆర్ఎస్ ఏనాడూ మోసపూరిత వాగ్ధానాలు చేయదు. ఈ సారి కూడా మరిన్ని వరాలు, హామీలతో ప్రజల ముందుకు వచ్చాం. మా ప్రభుత్వం నూటికి నూటయాభై పాళ్లు చేసి తీరుతుంది. ఎన్నికలు అనగానే దశాబ్దాల తరబడి అధికారం వెలగబెట్టిన అభివృద్ధి నిరోధకులు దొంగల్లా వస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌ది. ప్రజలు మరోసారి ఆశీర్వదించి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి'

– నామినేషన్ వేసిన అనంతరం మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సూర్యాపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీశ్‌రెడ్డి నామినేషన్‌కు వేలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు

## కుట్రలను ఛేదిస్తూ ఒక్కటైతున్నరు

**బీఆర్ఎస్‌లో చేరుతున్న విపక్ష పార్టీల నేతలు**

**తెలంగాణ వ్యతిరేక శక్తుల కుట్రలను ఖండిస్తూ గులాబీ గూటికి**

**మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్‌టీపీ నేత వేణుయాదవ్**

కోదాడ, నవంబర్ 9 : పచ్చని తెలంగాణపై వ్యతిరేక శక్తుల కుట్రలను ఖండిస్తూ ఆయా పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఆరు దశాబ్దాల ఆకాంక్షను కొట్లాడి సాధించిన ఉద్యమ రథసారథి, సీఎం కేసీఆర్ తోనే రాష్ట్రం

మిగతా 4లో...



హైదరాబాద్‌లో మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్‌టీపీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిపాల వేణుయాదవ్


లోపలి పేజీల్లో..

రేవంత్‌రెడ్డీ.. ఖబడ్దార్

రాచకొండ మీ అయ్య జాగీరా..?

మా భూములే లాక్కుంటామంటూ కుట్ర చేస్తవా..?

పొలాల జోలికొస్తే ఉరికిచ్చి కొడ్తం

సమైక్య పాలనలో బీడీఎల్ పేరుతో వస్తెనే తిప్పికొట్టినం

అమరావతి తరహాలో కుట్ర తెలంగాణలో నడవదంటూ రేవంత్ రెడ్డిపై రైతులు, గిరిజనుల ఆగ్రహం

ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తామని శపథం 8